కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : కులం చూడం, మతం చూడం, పార్టీలు అసలే చూడం అని తన పాదయాత్రలో చెప్పిన విధంగా గ్రామాలలో పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా మధ్యవర్తిత్వం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే జమ చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యుల పేట సచివాలయం పరిధిలోని వెదుళ్ళ వలస గ్రామంలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్పీకర్ తమ్మినేని సీతారాం నిర్వహించారు. సంక్షేమ పథకాలు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ సమస్యలు ఉంటే వెంటనే అధికారులతో మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిలకలపల్లి సురేష్, జడ్పిటిసి బెండి గోవిందరావు, పిఏసిఎస్ అధ్యక్షులు గురుగుబిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ వెంకటరమణ, సోమరాజు జగన్నాథం, ఎన్ని చంద్రయ్య, సైలాడ దాసు నాయుడు, గురుగుబెల్లి సీలారావ్, టి రామారావు, పొన్నాడ రాము, గురుగుబిల్లి ప్రభాకర్‌రావు, కూటుకుప్పల సన్యాసిరావు, మెట్ట ఆనందరావు, పొన్నాడ కృష్ణారావు, మెట్ట వసంత, గురుగుబిల్లి చలపతి, మామిడి డిల్లేశ్వరరావు, గురుగుబెల్లి చంద్రయ్య, తదితర వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-అరసవల్లి : కలియుగ ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆలయ మర్యాదలతో ప్రధాన కార్యదర్శి దంపతులకు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. తదుపరి ఆలయ అనివేటి మండపంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ స్వామి వారి చిత్రపటాన్ని ప్రధాన కార్యదర్శికి అందజేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్ స్వామివారి విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, ఎస్పీ జి.ఆర్.రాధిక, జెసి ఎం.నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి టి.సీతారామ మూర్తి, దేవాదాయశాఖ సహాయ కమీషనర్ డి.వి.వి. ప్రసాదరావు, కార్యనిర్వహణాధికారి వి.హరిసూర్య ప్రకాష్, తహసీల్దార్ కె.వెంకట రావు, ఆలయ పాలకమండలి సభ్యులు అంధ వరపు రఘురామ్, మండవిల్లి రవి, ఆలయ అర్చకులు, సిబ్బంది, వడ్డి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో మహాత్మా యువజన సంఘం ఆధ్వర్యంలో చలికాలం దృష్ట్యా నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఇటీవల పోలీస్‌శాఖలో ఉద్యోగం చేస్తూ మృతిచెందిన కర్రి కోదండరావు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల సహకారంతో యువజన సంఘం అధ్యక్షుడు గేదెల ఈశ్వరరావు కృషితో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ పాతిన కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కదంబాల వెంకటేశ్వర్లు హాజరై కోదండరావు మృతికి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపిటిసి దున్న మాధవరావు, యుటిఎఫ్ ప్రతినిధులు లండ బాబూరావు, కర్రి జగదీష్, గోపి, గేదెల దొరబాబు, పాతిన కృష్ణారావు, నాని

ఆనంద్‌కు జైహింద్ ఫౌండేషన్ సభ్యుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి ఆనంద్ అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న జైహింద్ ఫౌండేషన్ సభ్యులు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని ఆనంద్‌కు అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆనంద్ కు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్ర శేఖర్, ఆరంగి మధు, పొల్లాయి లక్షణమూర్తి నాయుడు, పొల్లాయి ఉమా మహేశ్వర రావు, పొల్లాయి లోకనాథం, కోళ్ల కృష్ణ, జైహింద్ జయకృష్ణ, జైహింద్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

15న ఉచిత కంటి వైద్యశిబిరం

విశాలాంధ్ర-కాశీబుగ్గ : విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలాస సత్యసాయి మందిరంలో ఈ నెల 15వ తేదీ మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీసత్యసాయి సేవా సమితి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్యశిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆపరేషన్లుకు చేయించుకునే వారు ఒరిజినల్ ఆధార్ కార్డు, ఒరిజినల్ ఆరోగ్యశ్రీ కార్డు, ప్లేట్, గ్లాస్‌లు తీసుకొని రావాలని సూచించారు.

కేన్సర్ బాధితునికి 'హెల్పింగ్ హ్యాండ్స్'

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం కాపుగోదాయవలస గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు గున్న నరేష్కు, హెల్పింగ్ హేండ్స్ యువకులు 7000 రూపాయలు నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకునే యువకులు కు, వెంకటాపురం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉన్నారు.

ప్రతి కార్యకర్త పార్టీ విజయం కోసం పనిచేయాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ప్రతీ కార్యకర్త వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం ఇప్పటి నుంచే కష్టపడి పని చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం అచ్చెన్నాయుడు నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాయలంలో కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన చేస్తుందని దీంతో ప్రతిఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలతో పాటు ప్రతీ కార్యకర్తకు, నాయకులకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే మరో రెండేళ్ళు ఓపిక పడితే మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పటి వరకు ఈ సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండలాలకు చెందిన పలు సంఘాలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి తమ తమ గ్రామ సమస్యలు తెలియజేశారు.

మాతల వంశధార వంతెనకు రంధ్రాలు

ఆర్‌అండ్‌బి అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం వంశధార నదిపై నివగాం-మాతల గ్రామాల మధ్య 18 ఏళ్ళ క్రితం నిర్మించిన అంతర్ రాష్ట్ర వంతెన కు మధ్య లో రెండు చోట్ల బీటలువారి రంధ్రాలు పడ్డాయి. రెండేళ్ల క్రితమే ఇవి బైటపడ్డాయి. వీటికి శాశ్విత మరమ్మత్తులు చెయ్యకుండా ఆర్ అండ్‌బి శాఖ అధికారులు తాత్కాలికంగా రాతి చిప్స్, సిమెంట్ తో కప్పి తారు పోశారు. మరలా ఇప్పుడు ఈ రెండు చోట్ల రంధ్రాలు బైట పడ్డాయి. ఈ ప్రమాదాన్ని చూసిస్తూ అనవాళు ఉంచారు. ఇటు ఆంధ్రా, అటు ఒడిశాలకు రాకపోకలకు అనుసంధానంగా అప్పటి స్థానిక ఎమ్మెల్యే కలమట మోహన్‌రావు కృషి మేరకు అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు వంశధార నదిపై, మాతల వద్ద రూ.10 కోట్లు వ్యయంతో 2002లో మంజూరైంది. వంతెన శరవేగంగా పనులు పూర్తై 2004లో అప్పటి టీడీపీ ప్రభుత్వం పాలనలో కింజరాపు ఎర్రంనాయుడు చేతులు మీదుగా ఈవంతెన ప్రారంబించారు. ప్రతి రోజు ఆంధ్రా, ఒడిస్సాల మధ్య వందలాది వాహనాలు రాకపోకలు సాగుతుంటాయి. ఈ రెండు రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర బస్ సర్వీస్‌లు రోజు తిరుగుతుంటాయి. ఇంత ప్రాధాన్యత గల మాతల-నివగాం మధ్య వంశధార నది వంతెనపై ఏర్పడ్డ బీటలు, రంధ్రాలను శాశ్విత ప్రాతిపధికన మరమ్మత్తులు చేయాలని పలువురు ఆర్‌అండ్‌బి అధికారులను కోరుతున్నారు.

లోకేష్ పాదయాత్రను ప్రజలు స్వాగతిస్తున్నారు

ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

విశాలాంధ్ర-రణస్థలం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చే ఏడాది జనవరి 27 నుంచి కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేయడానికి నిర్ణయించుకోవడం ప్రజలు స్వాగతిస్తున్నారని ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు అభిప్రాయపడ్డారు. పాదయాత్రపై లోకేష్ నిర్ణయం చరిత్ర సృష్టిస్తుందని రాష్ట్రం ఉన్న ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా చూడ్డానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుందని, సరైన సమయంలో ధైర్వంతమైన నిర్ణయం తీసుకోవడం మంచి శుభపరిణామణి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రతిపక్ష నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారం వచ్చిన తర్వాత ప్రత్యక్షంగా చూసిన ప్రజా సమస్యలు పరి ష్కారం చేయడానికి కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే నారా లోకేష్ పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపు తారని అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నాను. ఐదు కోట్ల ఆంధ్రుల మనో భావాలకు ప్రతిబింబంగా చంద్రబాబు నాయుడు లోకేష్ నడుచుకుంటున్నారని తెలియ జేశారు. లోకేష్ పాదయాత్ర నిర్ణయం యువకుల్లో మహిళల్లో పార్టీ క్యాడర్లో కొత్త ఉత్సవాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్. నారాయణరావు, జి.రాము, ఎం. దుర్గారావు, ఎన్. రామారావు, జె. భాస్కర్, ఎస్. రామారావు, డి. శంకర్, కె. త్రినాథ్, సురేష్, రాంబాబు ఊణ్ణ తదితరులు ఉన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధిపై విషం కక్కొద్దు!

- పవన్‌వి సినిమా రాజకీయాలు
- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : రాజధాని పేరుతో ఉత్తరాంధ్ర ప్రజల్ని అధికార పార్టీ నాయకులు మోసం చేస్తున్నారని జనసేన పవన్ వ్యాఖ్యానించడం అతని నీచ రాజకీయానికి నిదర్శనమని మాజీ డిప్యూటీ సీఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. విజయనగరంలో శనివారం పర్యటన సందర్భంగా పవన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గత మూడేళ్లుగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో జరుగుతున్న అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ విషం చిమ్ముతున్నారని, సినిమా రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పేదలకు గృహనిర్మాణం కోసం పెద్ద యజ్ఞమే జరుగుతోందని అది పవన్ కి కనిపించ లేదా? అని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాల ధరలు ఆకాశాన్నంటుతున్న సందర్భంలో అత్యంత విలువైన చోట్ల కూడా తమ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఇంటిపట్టాలు అందజేసిందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఓర్చుకోలేని పవన్ కళ్యాణ్ అవాకులు చెవాకులు పేలితే ఎవరూ నమ్మరన్నారు. మూడు సెంట్లలో పక్కాఇళ్లు ఎందుకు కట్టించలేదని పవన్ చంద్రబాబును ఒకసారైనా ప్రశ్నించారా? అని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ వి దిగజారుడు ఆలోచనలని, నిజమైన అభివృద్ధి జరుగుతుంటే అసలు ఏమీ జరగడం లేదంటూ అబద్ధాలు చెప్పేటందుకు ప్రయత్నాలు చేయడం అతని నైతిక స్థాయి దిగజారిందనడానికి నిదర్శనమన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు విశాఖ రాజధాని కావాలని, తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని బలంగా కోరుకుంటే దానిపై పవన్ కళ్యాణ్ మాట్లాడరని విమర్శించారు. ఇప్పటికైనా కళ్ల ముందు కనిపించే వాస్తవాలు చూడాలని, కళ్లు మూసుకుని నోటికి వచ్చినట్టు మాట్లాడితే మళ్లీ జనమే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని కృష్ణదాస్ హెచ్చరించారు.

సమస్యలుంటే చెప్పండి... పరిష్కరిస్తా... : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : గ్రామాలలో సమస్యలు ఉంటే తనకు చెప్పండని వాటిని తాను పరిష్కరిస్తానని, గిరిజన అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం ప్రణాళికయుతంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని భరణికోట సచివాలయ పరిధిలో గల బాలేరు, మర, భరణికోట, భరణికోటకోలని, జన్నివీధి, కాటంవీధి, జక్కరవీధి, బంజీరు తదితర గిరిజన గ్రామాల్లో తిరిగి మూడేళ్ల సంక్షేమ పాలనలో చేకూరిన లబ్ధిని గిరిజనులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆమెతోపాటు మెళియాపుట్టి ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, మండల జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వివిధ శాఖధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల వైఎస్‌ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ భవన స్థలం పరిశీలన

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి ఆదివారం మండల కాంప్లెక్స్ ఆవరణ పక్కన ఉన్న 5 సెంట్ల స్థలాన్ని డిప్యూటీ తహశీల్దార్ గిరి, ఎంపిపి నీలవేణి ఉదయ్‌కుమార్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో విఆర్‌వో వెంకటరావు, ఇందిర ప్రియదర్శి మోహనరావులు ఉన్నారు.

తెప్పలకు గరుడ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-పలాస : నందమూరి తారక రామారావు కళామందిరంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో పలాస జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు, రచయిత లయన్ డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి కళా నిలయం అధ్యక్షులు చీరాల ప్రకాష్, తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నానుబాల సురేష్‌కుమార్‌లు గరుడ జాతీయ పురస్కారం ప్రధానం చేశారు. సాహితీ, కళారంగంలో కృష్ణమూర్తి విశిష్ట సేవలకు గాను ఈ పురస్కారం ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ అవార్డు కృష్ణమూర్తికి పురస్కారంపట్ల జాన జాగృతి, లయన్స్ క్లబ్, లలిత కళారంజని, ఉద్దానం సాహితీ వేదిక అభినందనలు తెలిపారు.

'మహాదేవుని' సైకిత రూపం



విశాలాంధ్ర - ఆమదాలవలస : ఓం నమశ్శివాయ కార్తీక మాసం, సోమవారం పురస్కరించుకొని శివుని ప్రతిరూపం సైకిత శిల్పి రూపొందించారు. గేదెల హరికృష్ణ సంగమేశ్వర ఆలయం వద్ద రూపొందించిన ఈ చిత్రాన్ని సంగమేశ్వరుని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు సైకిత శిల్పాన్ని చూస్తూ పరవశం పొందుతున్నారు. పండగలు, పేరొందిన పెద్దల జన్మదినాలు పురస్కరించుకొని వారి చిత్రాలను ఇక్కడ సైకిత శిల్పి హరికృష్ణ రూపొందిస్తూ ప్రజల మందలను పొందుతున్నారు.

జగనన్న ఇళ్లు - పేదలందరికీ కన్నీళ్లు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జగనన్న కాలనిలో ఇళ్లు పేదలకు కన్నీళ్ళు తెప్పిస్తున్నాయని టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీ కణితి కిరణ్ అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలమేరకు మండలం, తర్లిపేట పంచాయతీలో టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ అదివారం పర్యటించి మాట్లాడారు. ఈ గ్రామంలో కొండపై కనీసం మౌలిక వసతులు లేని ప్రాంతంలో పేదలకు ఇళ్ళు పట్టాలిచ్చి నేటికి ఇళ్ల నిర్మాణం జరగకపోవడం శోచనీయమని తెలిపారు. పేదల పక్షపాతి అని చెప్పుకునే ఈ ప్రభుత్వం వెంటనే ఆ పేదల గృహాలు ప్రభుత్వమే కట్టించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు. మండల జనసేన నాయకులు అన్నారు. ఈయనతోపాటు టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీను, రమేష్, హరి, గురయ్య, గణపతి, చిరంజీవి తదితరులు ఉన్నారు. అలాగే మండలం కిష్టుపురం పంచాయతీలో ప్రభుత్వం అందజేసిన జగనన్నకాలనీ ఇళ్ల స్థలాలను కాకర్ల కొండ దగ్గర జనసేన నియజకవర్గం నాయకులు కోటేశ్వరరావు పల్లి, సుధీర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం లక్షలాది ఇళ్లను మంజూరు చేశామని చెబుతున్నా ఇప్పటివరకు దాదాపు 10 శాతం ఇళ్లను పూర్తిచేయలేదని, చాలాచోట్ల ఇప్పటివరకు పనులు కూడా పూర్తిగా ప్రారంభంకాలేదని, కానీ ప్రభుత్వం పూర్తిచేసినట్లు పేపర్లో ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియజకవర్గం టెక్కలి నాయకులు షణ్ముఖ, సంతోష్, వినోద్, రమేష్, చందు, ప్రసాద్, జనార్ధన్, శ్రీను, ఉదయ్, పవన్, జన సైనికులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



నందిగాంలో : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పిలుపు మేరకు పేదలు ఇల్లు జగనన్న మోసం కార్యక్రమంలో నందిగాం మండలం కాపుతెంబురు చిన్నలవునిపల్లి, గోపాలపురం తదితర గ్రామాలకు దూరంగా కొండప్రాంతం, వన్యప్రాణుల సంచరించే కొండల ప్రాంతంలో పేదలకు ఇళ్ళు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారని దుయ్యబాట్టరు. నిర్మాణం చేతకాని ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఇకనైనా పేదల గృహాలు ప్రభుత్వమే కట్టించాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు కార్యక్రమంలో టెక్కలి జనసేనపార్టీ నాయకులు కూరకుల యాదవ్, మెట్ట అవినాష్, తోట శ్యాం, కృష్ణ, బడగం మోహన్, రమణ పాల్గొన్నారు.

ఇళ్ళను ఇంకెప్పుడు నిర్మిస్తారు!

మెళియాపుట్టి : గ్రామాలలో అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్లని ఇంకెప్పుడు నిర్మిస్తారని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

జనసేన పార్టీ పిలుపుమేరకు జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు, కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాలలో ఆదివారం సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా దీనబందుపురం, మెళియాపుట్టి తదితర పంచాయతీలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను ఆపార్టీ నాయకులు దుక్క బాలరాజు, సవలాపురం చంటి, కంచరాన సాయి ప్రతాప్ తదితరులు క్షేత్రస్థాయిలో వెళ్లి అక్కడ వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ జగనన్న ఇళ్ల పట్టాల పేదలందరికీ కన్నీళు కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ఇన్చార్జీ గేదెల చైతన్య ఆదేశాలమేరకు నిర్వహించామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో మెళియాపుట్టి మండలం బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతమని, ఇటువంటి ప్రాంతంలో సైతం ఇల్లు నిర్మాణ ప్రక్రియ ప్రారంభించక పోవడం, ఆయా ప్రదేశాల్లో రోడ్ల, విద్యుత్, నీటి సరఫరా గాని లేకపోవడం దయనీయంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పత్రి మణికంఠ, స్వామి, చంటి, వెంకటేశు, రామయ్య కృష్ణారావు, పాపారావు, అప్పారావు, లక్ష్మణరావు, రాకేష్, రవి, మన్మధ శ్రీను, కిషోర్, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులున్నారు.

మాటలలో ఆర్భాటం... చేతలలో శూన్యం

కవిటిలో : జగనన్న కాలనీలలో ఇల్ల నిర్మాణా లలో కేవలం మాటలతో ఆర్భాటం చేస్తూ చేతలలో శూన్యంగా ప్రదర్శిస్తున్నారని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లోళ్ళ రాజేష్ ఆరోపించారు. ఈ మేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని కవిటి మండలంలో ప్రభుత్వం అందజేసిన జగనన్న ఇళ్ల స్థలాలను ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లోళ్ళ రాజేష్ పరిశీలించారు. చాలాచోట్ల ఇప్పటివరకు ఇంటి నిర్మాణ పనులు కూడా పూర్తిగా ప్రారంభంకాలేదని, కానీ ప్రభుత్వం పూర్తిచేసినట్లు చెబుతున్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్నట్లు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోను ఇళ్ల స్థలాలను పర్యటించి బాధితులు అందరికీ న్యాయం జరిగేలా జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు ప్రశాంత్,ఉమ మహేశ్వరరావు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కవిటిలో : మండల కేంద్రమైన కవిటి గ్రంథాలయంలో నేటి నుండి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించబడునని గ్రంథాలయ అధికారి పూర్ణచంద్ర బెహర ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా 14వ తేదీ ఉదయం 10 గంటలకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం కార్యక్రమాలు జరుపబడునన్నారు. 15వ తేదీ పుస్తక ప్రదర్శన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించబడును. 16వ తేదీ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఎస్ఆర్ రంగనాథం, పోతూరి నాగభూషణరావు, అయ్యాంక వెంకటరమణయ్య తదితరులను స్మరిస్తూ న్యూస్ పేపర్ రీడింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. 17వ తేదీ ఉన్నత విద్య భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు గ్రంథాలయ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని అన్నారు. 18వ తేదీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర పై వకృత్వపు పోటీలు 19వ తేదీ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు చేపడతామని అన్నారు. 20వ తేదీ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధాన కార్యక్రమం తో గ్రంథాలయ వారోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

సంతబొమ్మాళిలో : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని నౌపడ, సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాధి కారిని బీ రూపావతి, కె. కృష్ణారావు కోరారు. నేటి నుంచి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించబోయే 55వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలకు ఆహ్వానిస్తూ సర్పంచ్ బృందాదేవి, పలువురు నాయకులు, పాఠశాలలకు కరపత్రాలు అందజేశారు. వారం రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొని ఆమె కోరారు.

కోటబొమ్మాళిలో : ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయాధికారి జి. బ్రమ్మయ్య ఆదివారం తెలిపారు. ఈ వారోత్సవాల వారం రోజుల్లో ప్రముఖులకు నివాళులు, విద్యార్థులకు వకృత్వపు పోటీలు, చిత్రలేఖనం, వ్యాసరచన, క్వీజ్ గ్రంథాలయ అవరణలో నిర్వహించటం జరుగుతుందని ముగింపు రోజు విద్యార్థులకు బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు.

మెళియపుట్టిలో : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి అనురాధ కోరారు. నేటి నుండి ప్రారంభం కానున్న గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించి గ్రామస్తులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. ఇందులో భాగంగా నేడు బాలాల దినోత్సవం సందర్భంగా పిల్లలకు వివిధ రకాల ఆటలు, పాటలు, వక్తృత్వ పోటీలు నిర్వహించ నున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటుగా ఆనంద్, నాగభూషణం, వెంకట్రావు, ధనుంజయ, రాణి, యువకులు తదితరులున్నారు.

ఎచ్చెర్లలో : మండలంలోని ఎచ్చెర్ల, ధర్మవరం శాఖ గ్రంథాలయలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం. నీలమ్మ, మల్లిపెద్ది చంద్రశేఖర రావులు తెలిపారు. 14వ తేదీన నెహ్రూ జయంతి వేడుకలు మరియు బాలల దినోత్సవం వారోత్సవాల ప్రారంభం జరుగుతుందని ఆయన చెప్పారు. 15వ తేదీన పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, మొదలగువారిని స్మరించుకోవడం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 17న విద్యార్థులకు వకృత్వ పోటీలు, కవి సమ్మేళనం, 18న ప్రాథమికోన్నత పాఠశాలల, కళాశాల విద్యార్థులకు ఆటలు, క్విజ్ పోటీలు, పర్యావరణపై చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా దినోత్సవం వేడుకలు, రంగవల్లులు పోటీలు నిర్వహించబడతాయి. 20న వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా అక్షరాస్య దినోత్సవం, చదవడం మాకిష్టంలో భాగంగా సామూహిక స్వీయ పఠనం, డిజిటల్ లైబ్రరీపై అవగాహన విద్యార్థులకు బహుమతులు ప్రధానం అనంతరం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

నేడే మండల స్థాయి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-పొందూరు: జవహర్లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవ పురస్కరించుకుని మండలంలో ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో గల ప్రాథమిక స్థాయి నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు మండలస్థాయి ప్రతిభ టాలెంట్ టెస్ట్ పరీక్షల నిర్వహిస్తున్నట్లు స్థానిక యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ అధ్యక్షులు పెన్నం నానాజీ వెల్లడించారు. ఈ పోటీల్లో పాల్గొదలచినవాళ్లు ఎం ఆర్ సి ఆవరణలో ప్రతిభ పరీక్షలు జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

డీఎస్పీగా జీవీ కృష్ణారావు

విశాలాంధ్ర-పాలకొండ: డీఎస్పీగా జీవీ కృష్ణారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఉత్కళాంధ్ర ఆరాధ్య దైవం అయిన శ్రీకోటదుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు డి. లక్ష్మీప్రసాద్ శర్మ, ఈవో రాధాకృష్ణ అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం నేరుగా డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణ, కర్తవ్యంగా భావించి ఇతర అధికారులతో మమేకమై పనిచేస్తానని తెలిపారు.

బుడగట్లపాలెం తీరంలో ఇద్దరు యువకుల గల్లంతు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మండలంలోని బుడగట్ల పాలెం సముద్ర తీరంలో స్నానానికి దిగిన ఇద్దరు యువకులు ఆదివారం సాయంత్రం గల్లంతయ్యారు. ఎచ్చెర్ల, లావేరు మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన యువకులు వేర్వేరుగా కార్తీక వన భోజనానికి వెళ్లి సరదాగా స్నానానికి సముద్రంలో దిగారు. ఈ క్రమంలో సముద్రపు అలలకు ఇద్దరు యువకులు చిక్కుకున్నారు. ఎచ్చెర్ల మండలంలో పరీధ్‌పేట గ్రామానికి చెందిన బెండి తేజేశ్వరరావు (19), లావేరు మండలంలోని మురపాక పంచాయితీ చెల్లయ్య అగ్రహారం గ్రామానికి చెందిన కలమట ప్రసాదరావు (16) అలల తాకిడికి గల్లంతయ్యారు. దీనిని ప్రత్యక్షంగా చూసిన యువకులు ఏమి చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. ఐటీఐ పూర్తిచేసిన తేజేశ్వరరావు శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఈ యువకుడు తల్లి రంగమ్మ సంరక్షణలో ఉంటూ పేపర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కలమట ప్రసాదరావు శ్రీకాకుళం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ 6వ వార్షికోత్సవాలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం ,మలగాం పంచాయితీ, చెరువుగట్టు పేట గ్రామం లో వేంచేసి ఉన్న, షిరిడి సాయి బాబా 6 వ వార్షికోత్సవ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పూజ్య గురు దేవులు అమ్ముల సాంబ శివ రావు అధ్వర్యంలో, సాయి సేవకులు రట్టి పెరుమాళ్ళు లక్ష్మి దంపతులు సమక్షంలో కుంకుమ పూజలు, భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జ్ఞాన విలక్షణా నంద స్వామి అర్ల తేజారావు మాట్లాడుతూ, సాయిబాబా మహిమలు అనంత కోటి జనావళికి ముక్తి మార్గం అని అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీరాధా వేణు గోపాల స్వామి అర్చకులు గణపతి, కొమర అప్పలస్వామి, ఉత్తరాల త్రినాథరావు, ఎర్రన్న రెడ్డి సాయి, సూరాడ ఆది నారాయణ, పిల్లల మలకేశ్వరావు, పంచాయతీ ఉప సర్పంచి కంది లచ్చయ్య, చాట్ల అప్పయ్య సాయి, శ్రీనివాస్ రెడ్డి సాయి భక్తులు, అయ్యప్పస్వామి భక్తులు, మహిళలు పాల్గొన్నారు. ,భజన కార్యక్రమం నిర్వహించారు.

ఐక్యపోరాటాల ద్వారానే హక్కులు సాధ్యం

విశాలాంధ్ర-మందస : కార్మికవర్గ ఐక్య పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవ డం సాధ్యమవుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమణి, సీఐటియు మండల గౌరవాధ్యక్షులు మట్ట ఖగేశ్వరరావులు అన్నారు. ఆదివారం మందసలో సిఐటీయు ఆధ్వర్యంలో మండల మహాసభలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడి, రాష్ట్రంలో జగన్ కలిసి కార్మికుల హక్కులను తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు గాని, పిఎఫ్, ఇ.ఎస్.ఐ, పింఛన్లు చట్టబద్దంగా అమలు చేయాలని, కార్మికుల సంక్షేమానికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న అసంఘటి త రంగ కార్మికులకు ఉపాధి భద్రత కల్పించి, కార్మిక హక్కులు అమలుజరిగేలా చర్యలు చేపట్టా లని అన్నారు. అనంతరం ర్యాలీ, ప్రదర్శన నిర్వ హించారు. కార్యక్రమంలో సిఐటీయు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, మండల నాయకులు ఆర్.దిలీప్‌కుమార్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, ఎస్.వల్లభరావు, పి.అప్పల స్వామి, టి.లక్ష్మీనారాయణ, ఎస్.జగ్గారావు, వై.యశోధ, బాలమ్మలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్ను కున్నారు. కన్వీనరుగా కె.కేశవరావు, కోకన్వీనరుగా పి.దేవేంద్రతో పాటు 10మంది నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

వైభవంగా త్రిమూర్తులు స్వాముల దర్శనం

విశాలాంధ్ర-పొందూరు : కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం లావేటి వీధి సమీపంలో వెలసిన త్రిమూర్తుల స్వామి ఇంటింటా దర్శనం నిర్వహించారు. త్రిమూర్తుల స్వామి వారి ప్రీతికరమైన ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో పూజల నిర్వహించి సంధ్య సమయాన్న మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో పురవీధుల్లో ప్రజలకు దర్శనం అందించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారిని వేడుకగా గగనవీధుల్లో భజన బృందాలు మధ్య భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘ ప్రతినిధులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

సముద్రం తీరాలలో పిక్నిక్ సందడి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం తీర ప్రాంత గ్రామాలు భావనపాడు, మేఘవరం, సున్నాపల్లి, కారిపేట, తీరాలలో, ఆదివారం పిక్నిక్ సందడి నెలకొంది. కార్తీకమాసం ఆదివారం సందర్భంగా యాత్రికులు, యువత మహిళలు కేరింతలతో తీర ప్రాంతంలో సందడి వాతావరణం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యాత్రికులు తోటలలో సేద తీరారు. సముద్ర స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. అధిక సంఖ్యలో వచ్చిన యాత్రికులుతో భావనపాడు తీరం కిటలాడింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నౌపడ పోలీసులు, భావనపాడు మెరైన్ పోలీసులు సంయుక్తంగా పహారా కాసారు. ప్రమాద హెచ్చరికలు సూచిస్తూ అవగాహన కల్పించారు.

మాజీ ప్రధాని నెహ్రు ఆశయాలు కొనసాగించాలి

విశాలాంధ్ర-కాశీబుగ్గ : భారత దేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రు ఆశయాలు ప్రతి ఒక్కరు కొన సాగించాలని డాక్టర్ తెప్పల ఆనంద్ అన్నారు. ఆది వారం నీలావతిలో ఉద్దాన విద్యాభివృద్ధి వేదిక ఆధ్వ ర్యంలో నెహ్రు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రు భారతదేశానికి అభివృద్ధి, శాస్త్ర సాంకేతిక బాటలో నడిపించారని, నేటి పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు ఆదిరోహించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఇ.జోగారావు, బొడ్డు చిన్నారావు, యంపల్ల కామేష్, బి.ఓంకార్, రెయ్యి కృష్ణారావు, పి.గీతమ్మ, కుత్తుం ప్రకాశరావులు పాల్గొన్నారు.

చరిత్ర మరచిన యోధురాలు.. వీరనారి వీరగున్నమ్మ...

- సినిమా విజయం సాధించాలి...
- వీర గున్నమ్మ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో డాక్టర్ దానేటి శ్రీధర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్ : చరిత్ర విస్మరించిన యోధురాలు వీరగున్నమ్మ. ఆ ధీర వనిత తెగువను ప్రపంచానికి పరిచయం చేసిన చిత్ర నిర్వాహకులు అభినందన నీయులని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో, విప్లవ సేనాని వీరగున్నమ్మ చలనచిత్ర ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శ్రీధర్ మాట్లా డుతూ రైతాంగ పోరాటంలో బ్రిటిష్ పోలీసుల తూటాలకు బలైన వీరగున్నమ్మ తెగువ, ధైర్యం ఎనలేనిదని, ఉద్యమాల పురిటిగడ్డ అయిన సిక్కోలు ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఇలాంటి చరిత్రను సినిమాగా తీసి ప్రపంచానికి చాటిచెప్పాలన్న నిర్ణయం హర్షణీయ మని, ఇప్పటితరం వారు ఈ చరిత్ర తెలుసుకోవ డానికి సినిమా చూడాలన్నారు. ఈ చిత్ర దర్శకుడు గూన అప్పారావుకు, గున్నమ్మ తండ్రి పాత్రలో నటించిన ఎల్వి చలంకు, జమిందారి పాత్ర దారి ఆచార్య లజపతిరాయ్‌ని, ఇతర నటీనటులను అభినందించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దుప్పల వెంకటరావు, ఆచార్య లజపతిరాయ్, సనపల నర్సింహులు, సురంగి మోహన్‌రావు, బాడాన దేవభూషణ్‌రావులు మాట్లాడుతూ ఈ ప్రాంత చరిత్రను, ఈ ప్రాంతానికి చెందిన నటీనటులు అన్ని పాత్రలు పోషిస్తూ ఈ ప్రాంతంలో చిత్రీకరణ చెయ్యడం గొప్ప విషయమని.. చిత్ర నిర్వాహకులను, దర్శకుడు గూన అప్పారావును, నటీనటులను అభినందిం చారు. ఈ చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ చిత్ర పోస్టర్ ను దుప్పల వెంకటరావు, ఆచార్య లజపతి రాయ్, దేవభూషన్ లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర గాయిని హర్షిత, నటులు, చాపర వేణుగోపాల రావు, హేమబాబు చౌదరి, డిపి స్థాలిన్, ఎల్వి చలం తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎస్‌జిఎఫ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కొజ్జిరియా గ్రామానికి చెందిన జడగల కామేష్ కు ఐదు నెలల క్రితం యాక్సిడెంట్ జరిగింది. విషయం తెలుసు కున్న ఎస్‌జిఎఫ్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. కామేష్ యాక్సిడెంట్ కి గురై నడుము భాగం నుంచి కింద వరకు ఏఅవయవాలు కూడా పనిచేయడంలేదు. మెరుగైన వైద్యం కోసం ఆర్థిక స్తోమతలేక ఇంటి వద్దనే ఉన్నారు. కామేష్ తల్లిదండ్రులు రోజువారి కూలీలు కావడంతో అరకొర వైద్యం అందుతుంది. స్పందిం చిన ఎస్‌జిఎఫ్ సభ్యులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి కామేష్ కుటుంబానికి భరోసాగా నిలిచారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని ఎస్ జి ఎఫ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఎస్‌జిఎఫ్ సంస్థ సభ్యులు సునీల్, శ్రీకాంత్, శ్రీను గ్రామ యువత పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని దర్శించుకున్న ఐఏఎస్ అధికారి

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరొందిన శ్రీముఖలింగేశ్వరస్వామిని (మధుకేశ్వరున్ని) కర్నాటక రాష్ట్ర మంజుం జిల్లా కలెక్టర్ బగాది అశ్విత కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శేషవస్త్రాలు అందించి పుణ్యాహవచనాలతో ఆశీర్వ దించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మైసూర్ మైనింగ్ డైరెక్టర్ గౌతం, తదితరులు పాల్గొన్నారు.

సంస్కారవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయం కావాలి : భరత్‌కుమార్

విశాలాంధ్ర-సోంపేట : పాశ్చాత్య సాంస్కృతి ప్రభావంతో అనేక రుగ్మతల నడుమ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న ఈ సమాజాన్ని సంస్కారవంతంగా తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం కావాలని ఆర్ఎస్ఎస్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల సహ ప్రచారక్ భరత్‌కుమార్ పేర్కొన్నారు. సోంపేట, కంచిలి మండలాల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహేంద్ర సంగమం పేరుతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం మధ్యాహ్నం భారీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి భరత్‌కుమార్ మాట్లాడుతూ సమాజం లో ప్రతి వ్యక్తిలోను మంచి భావాలను కలిగించే దిశగా మనం కృషి చేయాలని సమాజంలో దేశభక్తిని, దైవభక్తిని పెంపొందించడం ద్వారా మన దేశాన్ని ప్రపంచంలో అత్యున్నత శిఖరంలో నిలపాలన్నదే మనందరి ఆశయం అవ్వాలని అన్నారు. సమస్యలను పారద్రోలేందుకు జాతీయ స్థాయిలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే భారతదేశ గౌరవాన్ని ప్రపంచ పటంలో ఇనుమడింపజేసే అయోధ్య రామాలయ పునర్ని ర్మాణం ఇన్నాళ్లకు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమాజ నిర్మాణం కోసం, ధర్మ స్థాపన కోసం ఉత్తమ సంస్కారవంతమైన సమాజ ఏర్పాటు కోసం చరిత్రలో యుగపురుషుడిగా పేరొందిన శ్రీరామ చంద్రమూర్తి అనుసరించిన ధర్మబాట ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్, ప్రముఖ వ్యాపారవేత్త బరాటం నాగభూషణరావు పాల్గొనగా ఆర్ఎస్ఎస్ ప్రముఖులు రమణమూర్తి, కర్రి లింగరాజు, దున్న జోగారావు, తెలుకల ధర్మరాజు తెప్పల రవి, పాల్గొన్నారు. సోంపేట కంచిలి, కవిటి మండలాల నుంచి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సహకారం అందించిన తూర్పుకాపు సంఘం

విశాలాంధ్ర-మెళియాపుట్టి : తల్లిదండ్రులు మృతి చెందిన చిన్నారులకు తూర్పుకాపు సంఘ సభ్యులు కలిసి వితరణగా రూ.36 వేలు ఇచ్చిన సంఘటన మెళియాపుట్టి మండలం వసుంధర గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళితే వసుంధర గ్రామానికి చెందిన సలాన షణ్ముఖరావు, కార్తీకలకు పాతపట్నం తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 36 వేల రూపాయలను ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి నాగులాపల్లి శ్రీనివాసరావు, జిల్లా సంఘ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, విశ్రాంత ఎంపీడీవో సలాన చిరంజీవి, స్థానిక సర్పంచ్ సలాన అప్పలనాయుడులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా, ఎక్కడైనా కష్టకాలంలో ఉన్నవారిని ఆదుకో వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా యువజన ఉపాధ్యక్షులు టంకాల సుధాకర్, ఎంఈఓ కె.రాంబాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సలాన గిరిధర్, సంపత్ రావు, మధు తదితరులున్నారు.

వెయిట్ లిఫ్టింగ్ జట్లు ఎంపిక

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఈనెల 26 నుంచి 28 వరకు గుంటూరులో జరుగు వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ జట్లు ఎంపికను శ్రీ మారుతి వ్యాయామ శాలలో ఆదివారం జిల్లా జట్లను జిల్లా అసోసి యేషన్ కార్యదర్శి కొత్తకోట శ్రీనివాసరావు, స్టేట్ వైడ్ అధ్యక్షులు ఇంజరాపు భాస్కరరావులు ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. గుంటూరు నాగార్జున పోర్ట్ సెంటర్‌లో ఈనెల 26, 27, 28వ తేదీల్లో జరుగు వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా నుంచి ఐదుగురు మహిళలు 9మంది పురుషులను ఎంపిక చేశారు. మహిళా విభాగంలో ధనం, లలిత, వర్షిత, హేమ శ్రీ, కావ్యలు ఎంపిక కాగా పురుషుల విభాగంలో సునీల్, రామకృష్ణ, జై ప్రకాష్ ,దీనబంధు, కొండలరావు, వినోద్, కృష్ణ రామకృష్ణ, గోవిందరావులు ఎంపికయ్యారు, జిల్లా సెలెక్టింగ్ కమిటీ జాయింట్ సెక్రెటరీ కే అప్పలనాయుడు, టీమ్ మేనేజర్ అండ్ కోచ్ అప్పన్న, సూరి బాబు, మధుబాబు, మజీందర్, హేమగిరి, తదితరులు ఏంపిక కమిటీలో ఉన్నారు. ఎంపికైన వెయిట్ లిఫ్టర్లు జిల్లా ఖ్యాతిని ఇనుమడింప చేయాలని వారు కోరారు.

వైసీపీతోనే గ్రామాలాభివృద్ధి

విశాలాంధ్ర-మందస: వైసీపీ ప్రభుత్వంలోనే గ్రామాలాభివృద్ధి చెందుతున్నాయని ఎంపిపి డొక్కరి దానయ్య అన్నారు. ఆదివారం బెల్లిపటియా గ్రామ శ్మశాన అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి మేరకు మండలం లోని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అగ్గున్న రమణమ్మ, జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, వైస్‌ఎంపిపి సీర ప్రసాద్, ఎంపిటిసి రమేష్ పంతులు, సర్పంచ్ గున్న రమణ, వైసీపీ నాయకులు అగ్గున్న రమణమ్మ, అగ్గున్న సూర్యారావు, దల్లి జానకిరెడ్డిలు పాల్గొన్నారు.

బ్యాంకాక్‌లో సాఫ్ట్‌బాల్ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ఇంటర్నే షనల్ ఆసియ కప్ ఆసియన్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ ఉమెన్స్ ఛాంపియన్ షిప్ 2022 నీ, థాయిలాండ్ సాఫ్టబాల్ అసోసియేషన్ బ్యాంకాక్ లో డిసెంబర్ 17 నుండి 21 వరకు నిర్వహిస్తున్న ఛాంపియన్ షిప్ శ్రీకాకుళం జిల్లా నుండి కూటికుప్పల వరలక్ష్మి ఎంపికయినట్లు స్టేట్ సాఫ్టబాల్ అసోసియేషన్ సీఈఓ సి వెంకటేశులు ఉత్తర్వులు ఇచ్చారని శ్రీకాకుళం జిల్లా సాఫ్టబాల్ అసోసియేషన్ అధ్యక్షులు కలిదిండి నరసింహా రాజు, సెక్రటరీ సిగిలిపెల్లి లక్ష్మీదేవి తెలియ జేశారు. ఈ అమ్మాయి ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామం ఈ క్రీడాకారిణి ఎంపిక పట్ల జిల్లా సాఫ్టబాల్ అసోసియేషన్ చైర్మన్ బడగల హరిధర్‌రావు, కన్వీనర్ కలిదిండి వెంకటరామ రాజు, ఓఆర్‌జీ సెక్రటరి ఎం.వి.రమణ, వైస్ ప్రెసిడెంట్ మెట్ట తిరుపతి రావు, పైడి నవీన్, బొడ్డేపల్లి సురేష్ జాయింట్ సెక్రటరి ఎం ఆనందకిరణ్, ఏ ధిల్లీశ్వరరావు, ఏ రాజగోపాల్, జి రాజశేఖర్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ గారు సెక్రటరి పి సుందరావు, జిల్లా వ్యాయమ సంఘం సెక్రటరీ ఎం సాంబమూర్తి, ఎస్‌జీఎఫ్ సెక్రటరి బివి రమణ, గ్రిగ్స్ సెక్రటరి కె.మాధవరావు అసోసియేషన్ సభ్యులు అభినంద నలు తెలియజేశారు.

బాలసదనంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-సోంపేట/కాశీబుగ్గ : ఈ మండలం కొర్లాం గ్రామానికి చెందిన జాగృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాశీబుగ్గలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలసదనంలో విద్యార్థులకు వైద్యులు డాక్టర్ ఆర్.చైతన్య, డాక్టర్ ఆర్.అంజు పాల్గొని విద్యార్థులకు వైద్య సేవలను అందించారు. అనంతరం అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలసదనం ఇన్‌చార్జ్ సునందదేవి పాల్గొన్నారు.

యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో చైల్డ్‌లైన్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : యూత్ క్లబ్ - బెజ్జిపురం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమలు చేయబడుతున్న చైల్డ్ లైన్ కొలాబ్ ప్రాజెక్ట్ తరపున చైల్డ్ లైన్ సే దోస్తీ మరియు బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా యూత్ క్లబ్ బెజ్జిపురం కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ కోశాధికారి జి.అప్పలనాయుడు మాట్లాడుతూ చైల్డ్ లైన్ సేవా కార్యమాలు గూర్చి, బాలల హక్కులు, సమస్యలు, చట్టాలు గూర్చి తెలియజేశారు. 14 మండలాల్లో చైల్డ్ లైన్ సేవలు గూర్చి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని, 2011 నుండి 2022 వరకు సుమారు 7వేల మంది బాలలను సంరక్షించడం జరిగిందన్నారు. 0 నుండి 18 సం.ల.లోపు బాలలకు ఎటువంటి ఆపదలో ఉన్న చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారుల సమన్వయంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబరు 14 నుండి 21 వరకు జిల్లాలో అవగాహనా కార్యక్రమాలు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు వంటి తదితర కార్యక్రమాలు ద్వారా వారం రోజులపాటు బాలల వారోత్సవాలు నిర్వహించడం జరిగుతుందన్నారు. 14 వ తేదిన జిల్లా కలెక్టర్, ఎంపీ చైల్డ్ లైన్ సే దోస్తీ పోస్టర్లను ఆవిష్కరించి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందన్నారు. 21న శ్రీకాకుళం లో జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ, ముగింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈసందర్భంగా బాలల వారోత్స వాలు కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమలో చైల్డ్‌లైన్ నోడల్ కోఆర్డి నేటర్ యం.సింహాచలం, కొలాబ్ కోఆర్డినేటర్ పి.హేమలత, కౌన్సిలర్ యు.మెహెర్వాణి, సిబ్బంది- డి.రాజు, డి.మౌనిక, వై.శంకర్, బి.సంతోషి, ఆర్.నాగలీల, పి.దుర్గారావు, యం.భవాని పాల్గొన్నారు.

పట్టాలిచ్చి మూడేళ్లయినా పత్తాలేని జగనన్న గృహాలు

విశాలాంధ్ర-పొందూరు : పేదలకు ఇస్తామన్న జగనన్న ఇంటి పథకాలు సామాన్యుడికి అందని ద్రాక్ష పండై మిగిలిందని మండల జనసేన పార్టీ నేతలు కొంచాడ చిన్నం నాయుడు, జామాన అప్పలనాయుడు, గార బాబురావు, సిమ్మి నాయుడు లతో కూడిన ప్రతినిధుల బృందం ఆవేదన వ్యక్తం చేశారు. మండలం రాపాక గ్రామంలోపేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాలను వీరు పరిశీలించారు. పేదల పక్కా గృహాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే నిలిచిందన్న సామెతలా మిగిలిపోయిందని, పట్టాలిచ్చి మూడేళ్లు అవుతున్న జగనన్న గృహాలు పత్తా లేకుండా పోయిందని నిరసన వ్యక్తం చేశారు. సర్కారు పట్టాలిచ్చే స్థలాలంతా ఊరు చివర కష్టాలు ఉన్నచోట, కాష్ఠలు న్నచోట తప్ప ప్రశాంతత ఉన్నచోట ఇవ్వలేదంటూ విమర్శలు చేశారు. నిర్మాణాలు చేసేందుకు నీటి సౌకర్యం లేని చోట్ల కొన్ని ఇళ్ల స్థలాలు అయితే, మరికొన్ని చోట్ల ఊరి పరగడ వల్ల కాటి సమీపంలో ఇవ్వడం న్యాయం కాదన్నారు. కొండల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణాలు చేపట్టక నిర్లక్ష్యం చేస్తే జగనన్న కళ నెరవేరుతుందా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా పేదలు సొంతింటి కల నెరవేర్చి దశ గా పనిచేయాలని జనసేన నేతల బృందం కోరుతుంది.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-పలాస: కాశీబుగ్గ బాలసదానం లో జాగృతి స్వచ్ఛంద సేవా సంస్థ కొర్లాం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. శిబిరంలో డాక్టరు చైతన్య, డాక్టర్ అంజులు పిల్లలకు వైద్య పరీక్షల చేసి అవసర మైన వారికి మందులు అందజేశారు. అనం తరం డాక్టర్లు చైతన్య, అంజులు మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్ స్పూర్తిదాలతని, మంచి అనారోగ్యమే అన్నారు. ఏ దిక్కులేని వారనమని నిరాశ చెంద వద్దని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ సునంద దేవి ఉన్నారు.

ప్రభుత్వం ప్రతిఒక్క పేదవాడికి ఇల్లు కల్పిస్తుంది

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క పేదవాడికి ఇల్లు కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో 71 వేల ఎకరాలలో 31 లక్ష మందికి ఒక లక్ష అయిదు వేల కోట్ల ఖర్చుతో ఇల్లు నిర్మాణాలు చేపడితే తెలుగుదేశం ప్రభుత్వం కొందరు పేదవాళ్లకు ఇల్లు అందకూడదని ముఖ్య ఉద్దేశంతో కొన్ని లేఔట్లపై తప్పుడు కోసేలు పెట్టి ఇల్లు నిర్మాణం ఆఫ్ చేశారని ఇది అభివృద్ధి అడ్డుకోవడం కాదా అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రశ్నించారు. తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ టెక్కలిలోనే 20 ఎకరాలలో 680 మంది లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణాలు చేపడితే తెలుగుదేశం నాయకులు దానిపై కేసులు వేసి ఇల్లు నిర్మాణం ఆపించారని వీరికి వత్తాసు పలుకుతూ జనసేన నాయకులు లేఔట్లపై ఫ్లెక్సీలు ఎగరవేస్తూ నిరసన తెలుపుతున్నారని ఆ లేఔట్‌లు జగన్ వేయించారని మర్చిపోయారా అని లేఔట్లపై కేసులు వేసి లబ్ధిదారులకు అందకుండా జాప్యం జరిగే విధంగా తప్పుడు కేసులు బనాయిస్తుంటే అప్పుడు ఎందుకు ప్రశ్నించట్లేదని జనసేన కార్యకర్తలకు తెలపాలన్నారు. మీ నాయ కుడు పవన కళ్యాణ్ పార్టీ ఎజెండా తెలపాలని, పక్కపార్టీవాళ్ల ఏంచెప్తే అది చేయడం, వాళ్లకు అధికారం అందించాలని పనిచేయడం తప్ప నేను సీఎంని అయితే రాష్ట్రానికి ఏంచేస్తాను ఇంతవరకు ఏసభలోను తెలపలేదని జనసేన కార్యకర్తలు తెలుసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క లేఔట్‌లో ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయించి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని ఇది సాధించేవరకు ఎంతమంది చంద్రబాబు నాయుడులు, పవన్ కళ్యాణ్‌లు వచ్చిన ఆపే ప్రసక్తే లేదని ఇల్లు నిర్మాణాలు చేపడతామని అన్నారు.

విద్యార్థికి సన్మానం

విశాలాంధ్ర-కవిటి : ఇటీవల శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాటశాల లో అండర్ 17 బ్యాడ్మింటన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడిన కవిటి గ్రామానికి చెందిన పొల్లాయి నరేష్‌కి అగ్నికుల క్షత్రియ సంఘం సామాజిక వర్గ పెద్దలు, యూత్ సభ్యులు నరేష్ కు నరేష్ తండ్రి కి ఘనంగా సత్కరించారు. నరేష్ కు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. గుంటూరులో జరగబోయే రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచా లని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పోల్లాయి లక్ష్మణమూర్తి నాయుడు, పోల్లయి మండల అప్పారావు, సీమచలం, సెక్రటరీ ముకందరావు, దున్న పురుషోత్తం, దేవరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను మానసిక వేదనకు ప్రభుత్వం గురిచేస్తుంది

విశాలాంధ్ర-పాలకొండ: ఉపాధ్యాయులను మానసిక వేదనకు ప్రభుత్వం గురిచేస్తుందని, తక్షణమే ఈ చర్యలు అపాలని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఓ ప్రైవేటు కళ్యాణ మండలంలో ఎస్టీయు పార్వతీపురం మన్యం జిల్లాశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా వచ్చిన సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ బోధన విషయంలో తప్పా, మిగిలిన బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని, జీతాలు సకాలంలో చెల్లించాలని, వారు దాచుకున్న పొదుపు డబ్బులు పీఎఫ్ ఏపీజీఎల్ఐ లోన్‌లు వెంట వెంటనే చెల్లించాలని, సరెండర్ లీవ్ బిల్లు ఏడాది పూర్తి అయినా ఇంకా చెల్లించకపోవడం శోచనీయ మని ఇది ప్రభుత్వానికి తగదని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు వెంటనే నిర్వహించి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయించా లని ఈ సందర్భంగా కోరారు. చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ మానసిక అశాంతికి గురిచేయడం ప్రభుత్వానికి తగదని, ఇటువంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్వతీపురం మన్యంజిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా శివ్వాం శ్రీనివాస్ పట్నాయక్, ప్రధాన కార్యదర్శిగా కె. ప్రమోద్ కుమార్, ఆర్థిక కార్యదర్శిగా కృష్ణకుమార్, అధనపు ప్రధాన కార్యదర్శిగా కె.కాంతారావు, అసోసియేట్ అధ్యక్షులుగా ఎ.కేశవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. ప్రభాకరరావు, వి. శ్యామ్, ఎస్‌వీరమణమూర్తి తదితరులు ఉన్నారు.

రాపాకలో జెడ్పీ నిధులతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర-పొందూరు: మండలం రాపాక గ్రామంలో మంచినీటి కోనేటి చెరువు సమీపంలో రూ.3.50 లక్షల జిల్లా పరిషత్ నిధులతో తాగునీటి బోరు మంజూరు కావడం పట్ల రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం చొరవకు సర్పంచ్ ప్రతినిధి కొంచాడ గిరిబాబు తో కూడిన గ్రామ పెద్దల బృందం ధన్యవాదాలు తెలియజేసింది. నరవేగంగా బోరుబావినిర్మాణాలు చేపడు తున్నారు. గ్రామంలో ఉన్నటువంటి సచివాలయ, ఆర్బికే, హెల్త్ సెంటర్, ప్రభుత్వ పాఠశాలలకు కుళాయిల ద్వారా తాగునీటిని అందించేందుకు వీలు కల్పించే ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెరిగిపోతున్న భూ దందాలు

పట్టించుకోని రెవెన్యూ అధికారులు..!

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, పలాస రూరల్ మండలంలో భూదందా యాదేచ్ఛగా సాగుతోంది. దీపం ఉండగా ఇలు చక్కబెట్టుకొవాలనే నెపంతో కొంత మంది విచ్చలవిడిగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ భూ ఆక్రమణలు వలన అధినాయకునికి చెడ్డ పేరు వస్తుందని అధికార పార్టీ శ్రేణులే బహిరంగంగా పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, గతంలో రెవిన్యూ శాఖ ద్వారా పట్టాలు పొందిన పలువురి భూములు, స్థలాలు కబ్జా చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించే వారిపై దౌర్జన్యాలు, దాడులు చేస్తామని బెదిరిస్తుండడంతో బాధితులు భయాందోళనలు చెందుతున్నారు. భూ కబ్జాలు ఎక్కువగా సూదికొండ, నెమలికొండ ప్రాంతాలతో పాటు జగనన్న కాలనీ పరిసరాల్లో ఎక్కువగా జరుగుతున్నాయని తెలుస్తోంది. గతంలో కొంత మంది మాత్రమే అధికార పార్టీ అండదండలతో ఆక్రమిస్తుండగా ప్రస్తుతం వీరికి మరో ఆరుగురు బృందంగా తోడు కావడంతో వారు అడిందే ఆటగా .. పాడిందే పాటగా భూ దందాలకు తెర లేపుతున్నారు. పలాస కాశీబుగ్గ భూ కబ్జాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. కొండలు కాలువ భూములు కూడా ఆక్రమణలకు గురై యాదేచ్ఛగా విక్రయాలు సాగిపోతున్నాయి. తాజాగా పాత జాతీయ రహదారికి అనుకొని ఉన్న అనంతపురం రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూములు, నూతనంగా నిర్మాణం అవుతున్న 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రం వెనుక ఉన్న భూములపై భూ కబ్జాదారుల కన్ను పడింది. సుమారు 3 ఎకరాల స్థలం ఆక్రమణలకు గురవుతుండడంతో ఈ ప్రాంతంలో చర్చనీయాంశమవుతుంది. పలాసకు వైశ్య కులానికి చెందిన వ్యక్తి భూమి చినబాడాం వద్ద ఉండగా ఆ భూములపై నకిలీ పత్రాలు సృష్టించి కాజేసేందుకు ఒక నాయకుడు ప్రయత్నం చేయగా దానిని భూ యజమాని కోర్టు ద్వారా స్టే తీసుకొచ్చిన ఆయనకు న్యాయం జరగలేదని తెలుస్తోంది. ఈ విషయమై పలాస వైశ్య సంఘంనకు బోయిన రామారావు సోదరులు, కొంచాడ ఆదిత్య, సిందిరి శ్రీనివాసరావులకు జరిగిన అన్యాయానికి ప్రశ్నించి న్యాయం చేయాలని కోరినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు వైశ్య కులానికి చెందిన వారు కూడా తమ ఆస్తులను బలవంతంగా ఆక్రమించుకుంటున్నారని వైశ్యసంఘానికి ఫిర్యాదు చేసినట్లు బోగట్టా. ఈ ఐదుగురు విషయమై త్వరలో వైశ్య సంఘం సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఈ ప్రభావం రాబోయే సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం పడబోతుందని సమాచారం. జంట పట్టణాల ప్రాంతంలో జరుగుతున్న ఆక్రమణలపై అటు అధికారులు గాని, ఇటు పాలకులు గాని పట్టించుకోకపోవడం కొంత మందికి లాభాదాయకంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు గుర్తించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.